# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 223 | హైదరాబాద్ | మంగళవారం | 26- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/-


# రూ. 100 కోట్లు ఇవ్వొద్దని అదానీకి లేఖ రాశాం

- ఇక తెలంగాణను వివాదాల్లోకి లాగకండి: సీఎం రేవంత్ రెడ్డి
- విమర్శల దృష్ట్యా రూ.100 కోట్ల విరాళం తిరస్కరిస్తున్నామన్న సీఎం
- ఏ సంస్థకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్న సీఎం
- జైలుకెళ్తే సీఎం కావొచ్చని కేటీఆర్ భావిస్తున్నారు.. కానీ ఆ ఛాన్స్ కవిత కొట్టేశారు
- కేసీఆర్ ఫ్యామిలీలో సీఎం పదవి కోసం పోటీ ఎక్కువగా ఉందన్న సీఎం
- బీఆర్ఎస్ హయాంలోనూ అదానీకి ప్రాజెక్టులు కట్టబెట్టారని విమర్శ
- మహారాష్ట్రలో గెలుపుతో సంబరాలు చేసుకోవడానికి ఏముందని విమర్శ

**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

ప్రస్తుతం వివాదాస్పదంగా మారిన అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీకి తెలంగాణ సర్కార్ భారీ షాకిచ్చింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదాని గ్రూప్ ప్రకటించిన రూ. 100 కోట్ల విరాళాన్ని వెనక్కి పంపినట్లు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ కొన్ని రోజులుగా అదానీ అంశంపై రాజకీయ దుమారం రేగుతుందని, అదానీ గ్రూప్ వివాదానికి తెలంగాణకు ఎటువంటి సంబంధం లేదన్నారు. తెలంగాణలో నైపుణ్యతను పెంచేందుకు ఏర్పాటు చేస్తున్న స్కిల్ యూనివర్సిటీకి అదానీ అందజేసిన 100 కోట్ల విరాళాన్ని, తాము స్వీకరించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.అనవసర వివాదాలలో తెలంగాణను లాగ వద్దని, మీడియా కూడా ఈ విషయాన్ని గమనించాలని రేవంత్ రెడ్డి సూచించారు. పెట్టుబడులకు సంబంధించి ఏ సంస్థల కైనా రాజ్యాంగబద్ధమైన రక్షణ ఉంటుందని, అదానీ నుండి తెలంగాణ ప్రభుత్వం నిధులు సేకరించినట్లు ప్రచారం చేయడం తగదన్నారు.అలాగే బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పైరవీలు చేయడం మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ లకే సాధ్యమని, రాష్ట్రానికి రావాల్సిన నిధులను తాము తెచ్చుకునేందుకు ఢిల్లీ పర్యటన చేస్తే, ప్రతి దానిని రాజకీయం చేయడం తగదన్నారు. అలాగే తనపై నమోదైన కేసుల నుండి తప్పించుకునేందుకు కేటీఆర్ ఢిల్లీ మిగతా 2లో...



# ఇస్రో దూకుడు

- వచ్చే నెల రెండు ప్రయోగాలను చేపట్టనున్న ఇస్రో
- డిసెంబర్ 4న పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం
- డిసెంబర్ 24న పీఎస్ఎల్వీ సీ60 ప్రయోగం
- పీఎస్ఎల్వీ సీ60 ద్వారా రిశాట్-1బీని నింగిలోకి పంపనున్న ఇస్రో



**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో వరుస విజయాలతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. వచ్చే నెల ఇస్రో రెండు రాకెట్ ప్రయోగాలను చేపట్టనుంది. డిసెంబర్ 4న పీఎస్ఎల్వీ సీ59, డిసెంబర్ 24న పీఎస్ఎల్వీ సీ60 రాకెట్లను ప్రయోగించడానికి సిద్ధమవుతోంది.శ్రీహరికోట షార్ లోని ప్రయోగ వేదికకు సంబంధించిన మొబైల్ సర్వీస్ టవర్‌లో మిగతా 2లో..

# సోలార్ విద్యుత్ ద్వారా అదనపు ఆదాయం

- రాష్ట్రంలో సోలార్ విద్యుదుత్పత్తి అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూర్య ఘర్ పథకం గురించి చర్చ
- పైలట్ ప్రాజెక్టు కోసం కుప్పం నియోజకవర్గం ఎంపిక

2 లో



# బంగాళాఖాతంలో వాయుగుండం

- ఏపీలో నేటి నుంచే వర్షాలు
- అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారిన వైనం
- ఏపీలో దక్షిణ కోస్తా, రాయలసీమకు వర్ష సూచన
- ఈ నెల 29 వరకు వర్షాలు
- దక్షిణ కోస్తాలో ఈదురుగాలులు

2 లో



# 28 సార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి 28 రూపాయలు కూడా తీసుకు రాలేదు

- సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఫైర్
- సీఎం పెళ్లికి వెళ్తున్నారో... ఏమో కానీ తెలంగాణకు ఏమీ తీసుకు రాలేదని విమర్శ
- నిధులు తీసుకు రాకపోతే ప్రశ్నించడం తమ బాధ్యత అని వ్యాఖ్య
- మేం ఢిల్లీ నేతలకు గులాం గిరీ చేయడం లేదన్న కేటీఆర్



**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు 28 సార్లు ఢిల్లీకి వెళ్లారని, కానీ అక్కడి నుంచి 28 రూపాయలు కూడా తీసుకురాలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఇదే మానుకోట మిగతా 2లో..

## తహశీల్దార్‌కు ముడుపులు ఇస్తే

# పని జరిగినట్లే

- అసైన్డ్ భూమికి ఎకరంకు లక్ష ఇస్తే పేరు మార్పిడి



**నందిపేట్ నవంబర్ 25(ప్రజాక్షేత్రం):**

ధరణి తో ఆ కార్యాలయంలో కాసులు కురిపుస్తున్నాయి, తహశీల్దార్ కి ఎకరం కు లక్ష ఇస్తే చాలు పట్ట లో పేరు మార్పిడి జరిగినట్టే! మండల కేంద్రంలో కొందరి మధ్యవర్తుల ద్వారా మాత్రమే పేరు మార్పిడి చేస్తున్నట్లు తెలిసింది. ఇటీవల కొన్ని ఎకరాల అసైండ్ భూమిని ఎకరం కు లక్ష రూపాయలు తీసుకొని మార్పిడి చేస్తున్నట్లు బాహాటంగా అనుకుంటున్నారు. ఎవరు ఎన్ని చేసిన ఎన్ని పిర్యాదులు చేసిన తనను ఏమి చేయలేరు అని రాజకీయ అండదండలు ఉన్నాయి. ఆని సన్నిహితుల వద్ద చెప్తున్నట్లు వినికిడి, మండల కేంద్రంలో ఇటీవల కోట్ల రూపాయల విలువైన భూమి పై కూడా చర్యలు తీసుకోకుండా ఉండడానికి లక్షల రూపాయల మిగతా 2లో..



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయల జీవనభృతిని వెంటనే ఇవ్వాలి

- అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ.
- (ఏ ఐ పీ కే ఎం ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము డిమాండ్





**దమ్మపేట నవంబర్ 25 (ప్రత్యక్షేత్రం):**

వ్యవసాయ కూలీలకు జీవనభృతిగా ఏడాదికి 12,000 ఇస్తానని హామీ ఇచ్చి 11 నెలలు అవుతున్న ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయడం లేదని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకే ఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము సిపిఐ %ఎశ్రీ% మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ అన్నారు. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్) పిలుపు మేరకు మార్కెట్ యార్డ్ లో జరిగిన సధస్సు లో వారు మాట్లాడుతూ. దేశంలో 50% పైగా వ్యవసాయ కూలీలు ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో 55% పైగా వ్యవసాయ కార్మికులు ఉన్నారని వీరికి ఏడాది పొడవున వ్యవసాయంలో పని దొరకటం లేదని, పని దొరికిన దినాలలో తక్కువ ఆదాయం వస్తుందని దీనివలన విద్య, వైద్యం, తలదాచుకోవడానికి గూడు లేక జంతువుల మాదిరిగా బతుకుతున్నారని అన్నారు పుట్టిన పిల్లలకు పౌష్టిక ఆహారం లేక తగినంత బరువు లేక శరీరంలో కావాల్సిన రక్తం లేక వారి పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు లంకె బిందెలు ఉంచాడేమోనని అనుకున్న కానీ ఖజానంత ఖాళీ చేసి పోయాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అనడం సరైనది కాదని. ధనిక రాష్ట్రం నెంబర్ వన్ రాష్ట్రం అన్న కేసీఆర్ గారు తన పాలనలో వ్యవసాయ కూలీలకు చేసింది శూన్యమేనని దేశవ్యాప్తంగా 14 కోట్ల వ్యవసాయ కూలీలకు కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ పాలనలో వ్యవసాయ కూలీలకు చేసింది ఏమీ లేదని. ఒకరిపై ఒకరు చమత్కారాలు సెల్ ఒక్కులతో కూలీలను మోసం చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెలకి 4000 రూపాయలు ఇస్తానని హామీ ప్రకారం అంటే సంవత్సరానికి 45 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. తక్షణమే వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయల జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సదస్సు అనంతరం మార్కెట్ యార్డ్ నుండి భారీ ప్రదర్శనగా తాసిల్దార్ కార్యాలయం చేరుకొని ధర్నా నిర్వహించి తహసిల్దారు కు డిమాండ్స్ తో కూడిన మెమోరాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సమస్యలపై నవంబర్ 20 నుండి గ్రామాలలో విస్తృతంగా ప్రచార నిర్వహించడం జరిగింది డిసెంబర్ 2 తేదీన కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రదర్శన ధర్మాను విజయవతం చేయాలని వ్యవసాయ కూలీలకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకురాలు తోడం దుర్గమ్మ,AIPKMS డివిజన్ అధ్యక్షులు కుర్సం ముత్యాలరావు, పందురి వీరబాబు, కాక వెంకటేష్, తామ రాముడు, కుంజ కాంతారావు, కాకా రమేష్, వగెల ప్రసాద్ జుంజునూరు ముక్తేశ్వరి, రొక్కోల అనిల్ కుమార్, వాడే గిరి, ఓకే మహేష్, బొగ్గ రాము, నాగరాజు, నాగమణి, వాడే జయ తదితరులు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో వాయుగుండం

**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం... వాయుగుండంగా మారింది. ప్రస్తుతం తూర్పు హిందూ మహాసముద్రాన్ని ఆనుకుని దక్షిణ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా కేంద్రీకృతమై ఉంది. ఇది రాగల 24 గంటల్లో వాయవ్య దిశగా పయనించి తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) అమరావతి విభాగం వెల్లడించింది. ఆ తర్వాత 48 గంటల్లో ఇది తమిళనాడు, శ్రీలంక తీరాల వైపు పయనించే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమలో ఈ నెల 29 వరకు కొన్ని చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. దక్షిణ కోస్తాలో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే తీరానికి చేరుకోవాలని సూచించింది. దక్షిణ కోస్తా తీరం వెంబడి రేపు, ఎల్లుండి 50 నుంచి 75 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలు వీస్తాయని ఏపీఎస్డీఎంఏ వివరించింది.ఇక, రేపు, ఎల్లుండి (ఈ నెల 26, 27 తేదీల్లో) నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, వైఎస్సార్, శ్రీ సత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.ఈ నెల 28న దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఏపీఎస్డీఎంఏ తన బులెటిన్ లో పేర్కొంది. నవంబరు 29న గుంటూరు, ప్రకాశం, బాపట్ల, నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు... విశాఖ, అనకాపల్లి, కాకినాడ, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి, కోనసీమ, ఉభయ గోదావరి, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

# రూ.100 కోట్లు ఇవ్వొద్దని అదానీకి లేఖ రాశాం

మెదటిపేజీ తరువాయి

పర్యటనలు చేస్తున్నారని, పదేళ్లు రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిన విషయాన్ని బీఆర్ఎస్ ముందుగా గుర్తించాలన్నారు.మహారాష్ట్ర, ఝార్ఖండ్ లో జరిగిన ఎన్నికలలో వచ్చిన ఫలితాలు చూస్తే ప్రధాని నరేంద్ర మోడీని ప్రజలు తిరస్కరించినట్లే భావించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులను రాబట్టేందుకు ఎన్నిసార్లైనా ఢిల్లీకి వెళ్లే అవకాశం ఉంటుందని, నేను ఢిల్లీకి వెళ్తుంటే మీరు పడే బాధలు చూసైనా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంతోష పడతారన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసం ఏదైనా ఒక ఒప్పందాన్ని సమస్త ద్వారా కుదుర్చుకుంటే, దానిని రద్దు చేసేందుకు న్యాయపైన సలహాలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రతి ఒక్కరికి అవకాశం ఉంటుందని, పెట్టుబడులు వస్తే రావడం లేదంటూ చెప్పేది కూడా బీఆర్ఎస్ నేతలేనన్నారు.అదానీతో టిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాల్సివస్తే, మాజీ సీఎం కేసీఆర్ పై కేసులు కూడా నమోదు చేయాల్సిన పరిస్థితి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ పవర్ ప్లాంట్స్ నిర్మాణ పనులు అదానీకే ఇచ్చారని, జైలుకు పోయి వస్తే సింపతి వస్తుందనుకుంటే ఆల్రెడీ, కవిత జైలుకు వెళ్లి వచ్చిన విషయాన్ని కేటీఆర్ గుర్తించాలన్నారు.ప్రస్తుతం ఆ ఛాన్స్ కేటీఆర్ కు లేకపోవడంతో నిరాశకు గురైనట్లుగా తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి, అదానికి ఎన్నో ప్రాజెక్టులు అందించింది కేసీఆర్ కాదా అంటూ ప్రశ్నించారు. అదానీకి ప్రాజెక్టులు ఇచ్చినందుకు కెసిఆర్ ను ప్రాసిక్యూట్ చేయాలా అంటూ ప్రశ్నించి, తాను అదానీ నుండి విరాళాన్ని యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్మాణానికి ఇచ్చిన విషయాన్ని కూడా బీఆర్ఎస్ తప్పు పట్టడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**కేసీఆర్ ఫ్యామిలీలో సీఎం పదవి కోసం పోటీ ఎక్కువగా ఉంది**

జైలుకెళ్తే ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్ భావిస్తున్నట్లుగా ఉందని, కానీ కేసీఆర్ కుటుంబంలో ఆ ఛాన్స్ ఆయన చెల్లి కవిత కొట్టేసిందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ కుటుంబం అదానీ సంకలో దూరిందని విమర్శించారు. కానీ ఇప్పుడు తమపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో అదానీకి పలు ప్రాజెక్టులు కట్టబెట్టారని వివరించారు. వాటిపై విచారణకు సిద్ధమా అని సవాల్ చేశారు. కేటీఆర్ జైలుకెళ్లాలని తహతహలాడుతున్నారన్నారు.'నేను మొన్న ఓ పెపర్లో చూశాను... జైలుకు వెళ్లి వారంతా (సీఎం) అయ్యారని భావిస్తున్నాడు. ఆ లెక్కన మొదట వారి (కేటీఆర్) చెల్లెలు జైలుకు వెళ్లారు. అలా కూడా కేటీఆర్‌కు అవకాశం రాదు. అలాంటి అవకాశం ఏదైనా ఉంటే ఇప్పటికే ఆ ఛాన్స్ ఆయన చెల్లెలు కొట్టేసింది. కేసీఆర్ ఫ్యామిలీలో సీఎం పదవి కోసం పోటీ ఎక్కువగా ఉంది. ఆ ఫ్యామిలీలో పోటీని తట్టుకోలేక మాపై ఏడుపు' అని సీఎం మండిపడ్డారు. కేటీఆర్ అమెరికాలో చదువుకున్నాడు... పదేళ్లు మంత్రిగా పని చేశాడు... కాస్త ఆలోచించి మాట్లాడాలని సూచించారు.
మహారాష్ట్రలో గొప్ప విజయం సాధించామని బీజేపీ చెబుతోందని, కానీ రెండు లోక్ సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తించాలన్నారు. కర్ణాటకలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు, బెంగాల్‌లో ఆరు నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరిగితే బీజేపీ ఎక్కడా గెలవలేదన్నారు. మహారాష్ట్రలో మీ ప్రభుత్వం మరోసారి నెగ్గింది... ఝార?ండ్‌లో తమ ప్రభుత్వం మరోసారి నెగ్గింది... ఇందులో బీజేపీ సంబరాలు చేసుకోవడానికి ఏముందని ప్రశ్నించారు.

# సోలార్ విద్యుత్ ద్వారా అదనపు ఆదాయం


**అమరావతి, ప్రజాక్షేత్రం:**

ఏపీలో సోలార్ విద్యుదుత్పత్తి అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూర్య ఘర్' పథకం గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఇల్లు, ప్రతి ఆఫీసు సౌర విద్యుదుత్పత్తి కేంద్రంగా మారాలని అన్నారు.
సౌర విద్యుత్ విధానంలో... గృహ అవసరాలకు సరిపోగా, మిగిలిన విద్యుత్ ను డిస్కంలకు విక్రయించవచ్చని, తద్వారా అదనంగా ఆదాయం పొందే అవకాశం ఉందని వివరించారు. పీఎం సూర్యఘర్, కుసుమ్ పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలు గరిష్ఠ లబ్ధి పొందేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**సోలార్ విలేజ్ పైలట్ ప్రాజెక్టుగా కుప్పం**

నేటి సమీక్షలో సోలార్ విలేజ్ అంశం కూడా సమీక్షకు వచ్చింది. 100 శాతం సోలార్ విద్యుత్ సరఫరాకు పైలట్ ప్రాజెక్టుగా సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంను ఎంపిక చేశారు.

# తిరుమల శ్రీవారి హుండిలో చోరీ



**తిరుమల, నవంబర్ 25 (ప్రజాక్షేత్రం):**

తిరుమలలో కొలువు తీరిన ఆ ఏడుకొండల వాడి ఆలయంలో చోరీ జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ శ్రీవారి ఆలయంలోని హుండీలోని నగదును ఓ యువకుడు దొంగిలించాడు. నవంబర్ 23వ తేది మధ్యాహ్నం 2 గంటల సమయంలో శ్రీవారి ఆలయంలోని స్టీల్ హుండీలో నగదును ఓ దుండగుడు దొంగలించే ప్రయత్నం చేశాడు. ఆ క్రమంలో కొంత నగదు తస్కరించి.. అక్కడి నుంచి పరారయ్యాడు. అందుకు సంబంధించిన వ్యవహారమంతా హుండీ సమీపంలోని సీసీ కెమెరాలో రికార్డు అయింది. ఈ విషయాన్ని భద్రతా సిబ్బంది పరిశీలించి.. యువకుడిని గుర్తించారు. అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దీంతో అదే రోజు సాయంత్రం 6.00 గంటలకు దొంగతనం చేసిన యువకుడిని భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని భద్రతా సిబ్బంది కార్యాలయానికి తరలించారు. విచారణ చేపట్టారు. ఆ క్రమంలో చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడు. అతడి వద్ద నుంచి రూ. 15 వేల నగదును భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. అయితే చోరీకి పాల్పడిన యువకుడి పేరు వేణు లింగమని తెలిపారు. అతడి స్వస్థలం తమిళనాడులోని శంకరన్ కోవిల్ అని వివరించారు. ఆ తర్వాత అతడిని పోలీసులకు టీటీడీ విజిలెన్స్ అధికారులు అప్పగించారు. పోలీసులు అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇది భూమి కోసం.. భుక్తి కోసం జరుగుతున్న పోరాటం

## : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**మహబూబ్ నగర్ నవంబర్ 25 (ప్రజాక్షేత్రం):**



సీఎం రేవంత్ రెడ్డి మన భూములను గుంజుకుంటున్నా డని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. కేసీఆర్ మన బిడ్డలకు సన్న బియ్యంతో భోజనం పెట్టారని అన్నారు. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పురుగుల అన్నం పెడుతున్నారని మండిపడ్డారు. ఇది మన భూమి, భుక్తి కోసం జరుగుతున్న పోరాటమని స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో దళిత, గిరిజన, పేద రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండకు నిరసనగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ మహాధర్నాలో పాల్గొన్న ఆర్ఎస్ ప్రవీణ్ పాల్గొని ప్రసంగించారు. లగచర్లలో తమ భూముల కోసం పోరాడుతున్న మన బిడ్డలకు మద్దతుగా నిలుద్దామని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. పేద, దళిత, గిరిజన రైతన్నలను అక్రమ కేసులు పెట్టి జైల్లో వేస్తే వారి భర్తల కోసం మన ఆడబిడ్డలు పోరాటం చేస్తున్నారని చెప్పారు. వారికి సంఘీభావంగా తెలంగాణ బిడ్డలుగా మనం కూడా చేయి చేయి కలుపుదామని.. పోరాడుదామని అన్నారు.

# తహశీల్దార్‌కు ముడుపులు ఇస్తే పని జరిగినట్లే

మెదటిపేజీ తరువాయి

ఒప్పందం జరిగినట్లు తెలుస్తుంది. ఇలా కొన్ని నెలలుగా ఒకే దగ్గర విధులు నిర్వహిస్తూ భూ వివాదాలు ఉన్న భూములను ఎవరు ఎక్కువగా ముడుపులు ఇస్తే వారికి చెందేలా చూస్తున్నట్లు తెలుస్తోంది. మండల తహశీల్దార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుంది పైసలు చేతిలో పడందే పనులు కావని,రోజు రోజుకి ప్రజలను పీడించే అధికారులు ఎక్కువవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా నందిపేట్ తహసీల్దార్ కార్యాలయం మారిందని రైతులు ఆరోపిస్తున్నారు. దళారులు పైరవీకారులు లేనిదే కార్యాలయంలో పనులు జరగవని కచ్చితంగా దళారితో వెళితే మాత్రమే పనులు జరుగుతాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.ధరణి వచ్చిన తర్వాత దళారులు ఎక్కువయ్యారు. ప్రతి పనికి ఓ రేటు ఫిక్స్ చేసి ప్రజలను నానా ఇబ్బందులు పెడుతున్నారు. ఏ పని కావాలన్నా పైరవీకారులు చెప్పాలి. తహశీల్దార్ కు ముడుపులు అందజేస్తే ఏ పని అయినా సాధ్యం అనే సలహాలు పనులు జరుగుతున్నాయి. రెవెన్యూ కార్యాలయంలో ఎవరికీ ఒక్క పైసా కూడా లంచం ఇవ్వొద్దని ఉన్నతాధికారులు చెబుతున్నా మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పని తీరు మాత్రం మారటం లేదు ఫలానా ధ్రువ పత్రాలను పలానా గడువు లోగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్దేశించిది.
కానీ అధికారులు మాత్రం డబ్బు కోసం ఉద్దేశపూర్వకంగానే కాలయాపన చేస్తున్నారు. ఆన్లైన్ లో అర్జీ చేసుకున్న తర్వాత ధ్రువ పత్రాల కోసం నెలల తరబడి తహశీల్దార్ కార్యాలయం చుట్టు ప్రదక్షిణలు చేయడమే జరుగుతుంది. రైతులు భూమి గురించి అర్జీ చెసుకున్నాక రిజిస్ట్రేషన్ చేయవలసింది పోయి వివిధ రకాల కారణలు చెబుతూ పట్టాలు చేయడం లేదు. అధికారుల నిర్లక్ష్యం వలన కొంతమంది వ్యవసాయ భూములను ప్రభుత్వ భూమి లాగా నమోదు చేశారు. రైతులు తహశీల్దార్ కి ఆ భూముల ను ఆన్లైన్లో మార్పిడి చేయాలని అర్జీ పెట్టుకున్న మూడు నాలుగు నెలలు అయినా చేయడం లేదు డబ్బులు ఇస్తేనే రైతుల పేరు మీద మార్పిడి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. లంచం ఇచ్చిన అర్జీదారుని సమస్యను పరిష్కరిస్తున్నారు.

# 28 సార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి 28 రూపాయలు కూడా తీసుకు రాలేదు

మెదటిపేజీ తరువాయి

14 ఏళ్ల కిందట ఇదే మానుకోట తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైందని తెలిపారు. గిరిజన, దళిత, పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నాడు నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు.లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారని కేటీఆర్ తెలిపారు. వారి భూములను తీసుకుంటామని చెబితే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారని అన్నారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదని విమర్శించారు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28 పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మీద ప్రజలు తిరగబడుతున్నారని తెలిపారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారని అన్నారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోదీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారని గుర్తుచేశారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుందని.. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడని మండిపడ్డారు.ఫార్మా విలేజ్ ఎవరి కోసమని కేటీఆర్ ప్రశ్నించారు. తన అల్లుడి కోసం రేవంత్ రెడ్డి పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడని మండిపడ్డారు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్నగాడు, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేయడం లేదని విమర్శించారు. మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుందని గుర్తుచేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఇస్రో దూకుడు

మెదటిపేజీ తరువాయి

పీఎస్ఎల్వీ సీ59 రాకెట్ అనుసంధానం పనులు జరుగుతున్నాయి. పీఎస్ఎల్వీ ఇంటిగ్రేషన్ బిల్డింగ్ లో పీఎస్ఎల్వీ సీ60 అనుసంధానం పనులు కొనసాగుతున్నాయి. పీఎస్ఎల్వీ సీ59 రాకెట్ ద్వారా యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోభా-3 అనే ఉపగ్రహంతో పాటు మరో నాలుగు చిన్నతరహా ఉపగ్రహాలను వాణిజ్యపరంగా ప్రయోగించనున్నారు. డిసెంబర్ 24న జరిగే పీఎస్ఎల్వీ సీ60 ద్వారా రిశాట్-1బీ అనే ఉపగ్రహంతో పాటు మరో నాలుగు వాణిజ్యపరమైన ఉపగ్రహాలను ప్రయోగించబోతున్నారు.

## సత్య సాయి ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- రక్షణ గోడ నిర్మాణానికి త్వరలోనే పనులు
- ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి.
- పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు



**పెందుర్తి,సుజాత నగర్ నవంబర్ 25(ప్రజాక్షేత్రం):**

ఆలయ అభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తామని పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు అన్నారు. సోమవారము. శ్రీ సత్య సాయి భజన మండలి. సభ్యుల ఆహ్వానం మేరకు ఆనంద నిలయం ఆలయాన్ని ఎమ్మెల్యే రమేష్ బాబు. సందర్శించారు ఈ సందర్భంగా తొలుత శ్రీ సత్య సాయి బాబా కు ఎమ్మెల్యే ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భజన మండలి సభ్యులు ను ఉద్దేశించి ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ ఈ ఆలయానికి అవసరమైన రక్షణ గోడ నిర్మాణము త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అలాగే వంటశాల ఫ్లోరింగ్ తో పాటు. భక్తులు భజనలు, ధ్యానం చేసుకోవడానికి మేడ పైన మరో సమావేశ మందిరాన్ని ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. మూడు సమస్యలను ఐదు నెలలు లోగా పూర్తి చేసి తానే ప్రారంభం చేస్తాను అని ఎమ్మెల్యే స్పష్టత ఇచ్చారు. ఆనంద నిలయం గౌరవ అధ్యక్షులు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ భక్తులు సహకారంతో ఈ ఆలయం నిర్మించుకోవడం జరిగిందన్నారు. ప్రతిరోజు ప్రత్యేక పూజలు భజనలు నిర్వహించుకోవడం కోసం ఎంతో మంది ఈ ఆలయం కు వస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు పంచకర్ల రమేష్ బాబు హామీ ఇవ్వడం పట్ల శ్రీనుబాబు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. వార్డ్ కార్పొరేటర్ సేనాపతి వసంత,జనసేన వార్డ్ అధ్యక్షులు సేనాపతి సోమశేఖర్,టీడీపీ నేతలు శంకర రావు, దాట్ల మధు,నిర్వాహక కమిటీ సభ్యులు జ్యోతి తొలుత సాదర స్వాగతం పలుకగా ముక్క గోపి. తాతా రావు,సీతారామయ్య, ఇతర కమిటీ సభ్యులు రమేష్ బాబును ఘనంగా సత్కరించి వినతిపత్రము సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భజన మండలి సభ్యులు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పట్నం సునీతమ్మకు జన్మదిన శుభాకాంక్షలు


- తాండూరులో ఘనంగా సునీతమ్మ జన్మదినం
- రోగులకు అల్పహారం పంపిణీ చేసిన నేతలు



**వికారాబాద్ జిల్లాప్రతినిధి( ప్రజా క్షేత్రం ) :**

వికారాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డికి తాండూరు నేతలు జేజేలు పలికారు. సునీతా మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు తాండూరులో ఘనంగా జరుపుకున్నారు. యువనాయకులు బిర్కడ్ రఘు ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రోగులకు అల్పహారం పంపీణి చేశారు. అదేవిధంగా పట్టణంలోని చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి నివాసంలో కేక్ కట్ కార్యక్రమం నిర్వహించారు. ఈజన్మదిన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గడ్డలి పరిమళ రవీందర్, అబ్దుల్ ఖవి, నాయకులు గడ్డలి రవీందర్, పలువురు నాయకులు ఉత్సహాంగా కేక్ కట్ చేసి సునీతా మహేందర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ . అనంతరం వారు సునీతా మహేందర్ రెడ్డి ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకొ వాలని ఆకాంక్షించారు. నాయకులు బీదర్ రాజశేఖర్, ముస్తఫా, శివానంద్, భగవాన్, నేతలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## అచ్చుతాపురం ఈఎస్ఐ ఆసుపత్రి గురించి పార్లమెంట్లో మాట్లాడిన అనకాపల్లి ఎంపీ డాక్టర్ సీ.ఎం రమేష్



**అనకాపల్లి, నవంబర్ 25(ప్రజాక్షేత్రం):**

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో మొదటిరోజు అనకాపల్లి ఎంపీ డాక్టర్ సీఎం రమేష్గారు ఇటీవలే గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారు అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం లో వర్చువల్ గా శంకుస్థాపన చేసిన ఈఎస్ఐ ఆసుపత్రి గురించి పలు ప్రశ్నలు కేంద్ర కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖను ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన పలు అంశాలను లేవనెత్తారు. ముఖ్యంగా ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆమోదం గురించి మరియు భూ కేటాయింపుల వివరాలు గురించి మరియు నిర్మాణం కొరకు తీసుకున్న నిర్ణయాలు నిధులు మంజూ రు మరియు ఖర్చు పూర్తి వివరాలు తెలియజేయమని కోరారు. స్పందించిన కేంద్ర కార్మిక శాఖమంత్రి డాక్టర్ మన్సుక్ మందావ్య గారు మాట్లాడుతూ ఉద్యోగుల స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ 2020 ఫిబ్రవరి 21 నాడు అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో 30 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు కు ఆమోదం తెలిపింది అని దీని కొరకు రాష్ట్ర ప్రభుత్వం 2 ఎకరాల భూమిని కేటాయించింది అని సరిహద్దు గోడను సైతం నిర్మించబడిందని పేర్కొన్నారు. అదేవిధంగా ఆసుపత్రి నిర్మాణ పనులను సెంట్రల్ పబ్లిక్ వర్క్ డిపార్ట్మెంట్ కి అప్పగించింది అని మూడు నెలల క్రితం 62 కోట్ల రూపాయలకు పైగా నిధులు మంజూరు కూడా జారీ చేయడం జరిగిందని తెలియజేశారు.

# అప్పన్న ప్రహ్లాద కళ్యాణ మండపాన్ని సింహాచలము దేవస్థానానికి అప్పగించాలి

- సీఎం, ఉప ముఖ్యమంత్రిలకు ఇప్పటికే వినతులు.కలెక్టర్‌ను కోరిన అప్పన్న ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు గంట్లశ్రీనుబాబు

**విశాఖపట్నం, నవంబర్25(ప్రజాక్షేత్రం):**

విశాఖ నగరంలో ఉన్న సింహాచలం దేవస్థానం కు చెందిన ప్రహ్లాద కళ్యాణమండపమును తక్షణమే సింహాచలం దేవస్థానానికి అప్పగించాలని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్‌కు ఈ అంశంపై గంట్ల శ్రీను బాబు వినతిపత్రం అందించారు. ఇప్పటికే ఈ నెల 12న సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌లను అమరావతిలో కలసి ఈ సమస్యను తెలియజేసిన విషయం కలెక్టర్ కు తెలియచేసారు..ఇదే సమస్యపై కలెక్టర్‌ను కలసి వినతి పత్రం అందించగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అయితే 2013 నుంచి ఈ కళ్యాణ మండపము సిఆర్‌పిఎఫ్ వారికి కేవలం 6 నెలలు అద్దెకు కేటాయించడంతో వారు అద్దె కూడా చెల్లించడం లేదని, దీంతో దేవస్థానానికి ఆర్థిక భారం తప్పడం లేదున్నారు. తక్షణమే సిఆర్‌ఫిఎఫ్ సిబ్బంది కి ప్రత్యామ్నాయ స్థలం చూపించి. ఆయా కళ్యాణ మండపము సింహాచలం దేవస్థానానికి అప్పగించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ అంశంపై సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హరేంద్రప్రసాద్ హామీ ఇచ్చారు. ఇదే విషయంపై గ్రేటర్ కమిషనర్ పి,సంపత్‌కుమార్‌కు సైతం జీవీఎంసీ గ్రీవెన్స్‌లో గంట్ల శ్రీనుబాబు వినతిపత్రం అందించారు... ఈ కార్యక్రమం లో డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల చిరంజీవి, కృష్ణ మూర్తి తదితరులు



పాల్గొన్నారు జర్నలిస్టుల పిల్లలు ఫీజు రాయితీపై వినతివిశాఖ నగరంలో అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజు రాయితీ విషయంపై ఉత్తర్వులు అందించాలని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు కలెక్టర్ హరేంద్ర ప్రసాద్‌ను కోరారు. సోమవారం కలెక్టర్‌ను కలసి వినతిపత్రం అందించారు. ఇప్పటికే రాష్ట్రంలో పలు జిల్లాల్లో జర్నలిస్టులకు ఆయా కలెక్టర్లు అందించిన ఉత్తర్వుల కాఫీలను సైతం అందించారు. దీనిపై కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ స్పందిస్తూ తక్షణమే తగు అన్ని అంశాలు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# 27 నుంచి లక్ష దీపోత్సవం

- హరే కృష్ణ మూమెంట్ ప్రతినిధి శ్యామ మాధవ దాస

**డాబా గార్డెన్స్, నవంబర్ 25(ప్రజాక్షేత్రం):**

విశాఖపట్నం – లక్ష దీపోత్సవం ఆహ్వానం స్థలం : హరే కృష్ణ వైకుంఠం , గంభీరం ,ఐ ఐ ఎం రోడ్ ఈనెల 27 నుంచి డిసెంబర్ ఒకటో తేదీ వరకు సమయం : సాయంత్రం 6 గంటల నుంచి కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని హరే కృష్ణ మూమెంట్ ప్రతినిధి శ్యామ మాధవ దాస అన్నారు. ఆయన సోమవారం డాబా గార్డెన్స్ లో గల ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు.హరే కృష్ణ మూవ్మెంట్ విశాఖపట్నం వారు 2022 వ సంవత్సరం నుంచి అనగా వరుసగా 3 వ సంవత్సరం లక్ష దీపోత్సవం ను 27 వ తేదీ నవంబర్ 2024 నుంచి 1 వ తేదీ డిసెంబర్ 2024 వరకు 5 రోజుల పాటు సాయంత్రం 6 గంటలకు హరే కృష్ణ వైకుంఠం మందిర నిర్మాణ ప్రదేశం , ఆర్ టీ ఓ ఆఫీస్ రోడ్ , అక్షయ పాత్ర ఫౌండేషన్ వంటశాల కు ప్రక్కన , గంభీరం , ఆనందపురం నందు అంగరంగ వైభోగముగా నిర్వహించడం కొరకు ఏర్పాట్లు చేయుచున్నారు .ఈకార్యక్రమము డాక్టర్ నిష్కించిన భక్తదాస ప్రెసిడెంట్ హరే కృష్ణ మూవ్మెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది అన్నారు.లక్ష దీపోత్సవం లో ప్రతి రోజు నిర్వహించు కార్యక్రమాలు వివరించారు. 1.ఆకాశదీపం 2.తోలి దీపం 3.సాంస్కృతిక కార్యక్రమాలు 4.దామోదర ఆరతి 5.భక్తుల చే లక్ష దీపోత్సవం 6. ప్రసాద వితరణ కార్తీక మాసములో శ్రీకృష్ణభగవానుని ఆరాధన:ఈ వ్రతము నియమాలు: ప్రతి రోజు శ్రీకృష్ణుని ఆలయాన్ని సందర్శించాలి అన్నారు. ప్రతి రోజు శ్రీకృష్ణునికి నెయ్యి దీపం అర్పించాలి. శ్రీ కృష్ణద్వైపాయన వ్యాసమహర్షి రచించిన పద్మ పురాణము లోని దామోదర అష్టకాన్ని ప్రతి రోజు పాడాలి. దానము చేయుట. తులసి దేవికి పూజ చేయుట మొదలైనవి.నెయ్యి దీపంతో శ్రీకృష్ణుని ఆరాధించుట కార్తీక మాసంలో అత్యంత ముఖ్యమైనది. శాస్త్రాలలో ఈ విధంగా చెప్పబడింది "అన్ని బహుమానాలలో, కృష్ణునికి నెయ్యి దీప బహుమానము కార్తీక మాసములో ఉత్తమమైనది. దీనికి సమానమైన బహుమానము మరొకటి లేదు.""ఎవరైతే శ్రీహరి ఆలయంలో కార్తీక మాసంలో కొద్దిసేపైన దీపారాధన చేస్తారో అతను అనేక కల్పముల (ఒక కల్పము అనగా 1000 యుగాలు) పాప ఫలితము నుంచి విముక్తి పొందుతాడు. "కార్తీక వ్రతాన్ని గురించి అన్ని పురాణాలలో విశిష్టంగా చెప్పబడింది. ఈ వైభవాన్ని గుర్తించి




భక్తులందరూ భగవంతుని సంతృప్తి కొరకు, శాశ్వత శ్రేయస్సు ఆశిస్తూ కార్తీక వ్రతాన్ని ఘనంగా ఆచరిస్తారు. ఇదే నెలలో గోవర్ధన పూజ, రాసలీల, దీపావళి మొదలగు అనేక ప్రాశస్త్యమైన శ్రీ కృష్ణ లీలలు జరిగినవి.ప్రతి రోజు సాయంత్రం నెయ్యి దీపారాధన, ఆత్మకు హత్తుకునే రీతిలో సంగీత వాయిద్యాలతో శ్రీ దామోదరష్టకము భజన కార్యక్రమము ఉంటుంది. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకొని భగవంతుని భక్తి పారవశ్యములో ఆనందించగలరని ఆశిస్తున్నాము.ఈ కార్యక్రమమును విశాఖపట్నం నగర వాసులు కొరకు నిర్వహించడం జరుగుతుంది అన్నారు .ఈ అవకాశమును భక్తులు ఉపయోగించు కొనగలరని శ్యామ మాధవ దాస కోరారు. విశాఖ నగర ప్రజలు 222, 999, 411 వీ, 211 సిటీ బస్సులు ద్వారా ఇక్కడకు చేరుకోవచ్చు అన్నారు. విశాఖలోపది ప్రాంతాల్లో వాడ వాడలా దీపోత్సవం నిర్వహించాం అని గుర్తు చేశారు. మీడియా సమావేశంలో సంస్థ ప్రతినిథులు శద్గో స్వామి, సర్వ జిత రామ పాల్గొన్నారు.మరిన్ని వివరములు ఫోన్ నెంబర్‌ను సంప్రదించగలరు 9010611108 శ్యామ మాధవదాస హరేకృష్ణ మూవ్మెంట్ విశాఖపట్నం.

## నిరుద్యోగం మీద దేశ వ్యాప్తంగా పోరాటం

- అఖిల భారత యువజన కాంగ్రెస్ కార్యదర్శి మమతా నాగి రెడ్డి

**ఎల్లమ్మ తోట, నవంబర్ 25(ప్రజాక్షేత్రం):**

ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ (ఏ ఐ వై సి) కార్యదర్శి మమతా నాగిరెడ్డి విశాఖ జిల్లా పర్యటన సందర్భంగా డిసిసి అధ్యక్షుడు అడ్డాల వెంకట వర్మరాజు,రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు అధ్యక్షతన సోమవారం జగదాంబ జంక్షన్ యల్లమ్మ తోట వద్ద గల కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మమతా నాగి రెడ్డి మాట్లాడుతూ, బీజేపీ కూటమి ప్రభుత్వం హయాంలో దేశ ప్రజలు అవస్థలు పడుతున్నారు అని విచారం వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగం పెరుగుతుంది అన్నారు. యువత నిరాశ నిస్పృహలో వున్నారు. దేశంలో గత పదేళ్ళలో ఇవ్వాల్సిన 20 కోట్ల ఉపాధి ఎక్కడ అని ప్రశ్నించారు. గుజరాత్ దేశంలో రోల్ మోడల్ అన్నారు. అక్కడ డ్రగ్స్ పట్టుబడ్డాయి. ఇదేనా రోల్ మోడల్ అని ప్రశ్నించారు. దేశంలో 60 శాతం జనాభా యువత వున్నారు. యువత డ్రగ్స్ కి బానిస అవుతున్నారు. మోడీ ప్రైవేటీకరణ మంత్రం జపిస్తున్నారు. మోడీ అధానికి దేశ సంపద ధారాదత్తం చేస్తున్నారు. దేశంలో యువతకు మోడీ గో బ్యాక్ ముమ్మెంట్ అని పిలుపు ఇచ్చారు. దేశ వ్యాప్తంగా యువత భాగస్వామ్యంతో నిరుద్యోగం మీద పోరాటం చేస్తాం అన్నారు. జారండ్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ప్రజాస్వామ్య గెలుపు అని ఆమె అభివర్ణించారు.

**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు లక్కోజు**

రామారావు మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ పర్యటనలో భాగం




గా మమతా నాగి రెడ్డి యూత్ కాంగ్రెస్ పటిస్తానికి కృషి చేస్తున్నారు అన్నారు. దేశంలో నిరుద్యోగం పెరుగుతుంది అన్నారు. ఏటా దేశంలో రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తాం అన్నారు. దేశంలో యువత డ్రగ్స్ కి బానిసలు అవుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. గుజరాత్ దేశానికి రోల్ మోడల్ అన్నారు. అదానికి ధారాదత్తం చేస్తున్నారు. ప్రధాని మోడీ ఆదానికి సీఈఓగా పని చేస్తున్నారు అని ఎద్దేవా చేశారు. విశాఖ పోర్టులో డ్రగ్స్ కంటైనర్ దొరికింది అని గుర్తు చేశారు. ఏమి చర్యలు తీసుకున్నారు అని ప్రశ్నించారు. అదాని సెబిలో అవకతవకలు పాల్పడిన చర్యలు లేవు. అదాని సోలార్ ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి మీద చర్యలు లేవు. రూ.1700 కోట్లు చేతులు మారినా మౌనం వహిస్తున్నారు. దేశం అంధకారంలోకి వెళుతుంది అని ఆరోపించారు. స్టీల్ ప్లాంట్ ప్రివేకరణ చేస్తున్నారు. మోడీ 29 విశాఖ పర్యటనకు ముందే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపుతున్నం అని ప్రకటన చేయాలి అని డిమాండ్ చేశారు.

మీడియా సమావేశంలో డి సి సి అధ్యక్షుడు అడ్డాల వరద రాజు, నగర అధ్యక్షుడు పిరిడి భగత్, కే.వీ.సూర్య నారాయణ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లి పిల్లి సతీష్ కుమార్, తూర్పు నియోజక వర్గ ం అధ్యక్షురాలు ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు. ఇట్లు మల్లారెడ్డి గౌతమ్ కుమార్ విశాఖ డీసీసీ ప్రధాన కార్యదర్శి

## అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మండలంలో విస్తృత పర్యటన



**దమ్మపేట నవంబర్ 25 (ప్రజాక్షేత్రం):**



మండలంలోస్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మీ ఎమ్మెల్యే మీ ఇంటికి కార్యక్రమం ద్వారా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఐదవ విడత విడుదల చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గండుగులపల్లి మొండివర్రె నాగుపల్లి శ్రీరామపురం నాచారం తొట్టిపంపు మొద్దులగూడెం ముష్టిబండ మందలపల్లి మారప్పగూడెం దమ్మపేట మల్కారం పెద్దగొల్లగూడెం పార్కలగండి పట్వారిగూడెం జగ్గారం లింగాలపల్లి గ్రామపంచాయతీలలో పర్యటించి 28 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు 28,03,248 /- రూపాయలు 35 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు 12,64,000/- మొత్తంగా 40,67,248 /- రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు మంజూరయ్యాయని వారం రోజుల్లో అన్ని మండలాల్లో పనులు ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్‌లో వచ్చిన అర్జీలు పునరావృతం కాకుండా

# అధికారులు చర్యలు తీసుకోవాలి

- అర్జీదారులతో అధికారులు స్వయంగా మాట్లాడాలి
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 325 విజ్ఞప్తులు
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, నవంబర్ 25(ప్రజాక్షేత్రం):**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ “పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్” లో వచ్చిన అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి జిల్లాకు సంబంధించి వచ్చిన అర్జీల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచించారు. “ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ” కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో నలుమూలల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను తెలుసుకుంటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో స్వయంగా / ఫోన్ ద్వారా గాని మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కు అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలన్నారు. సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలను తక్షణమే అర్జీదారులతో మాట్లాడి జిల్లాస్థాయి అధికారులు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంటింటి సర్వేను ఈనెల 30వ తేదీలోగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో వివిధ శాఖల లక్ష్య సాధనలో పురోగతిపై సమీక్షిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 325 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 146 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 14, జీవీఎంసీ సంబంధించి 41 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 124 వినతులు వచ్చాయి.ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు.... జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, ఆర్డీవో శ్రీలేఖ వినతులు స్వీకరించారు. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.

## మాలల సింహగర్జనను సక్సెస్ చేద్దాం



**చేవెళ్ళ నవంబర్ 25(ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ లో డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జనను సక్సెస్ చేద్దామని సమతా సైనిక్ దళ్ నాయకులు ఏర్పుల మల్లేష్, మాచన్పల్లి రామచంద్రయ్య, రామస్వామి అన్నారు. సోమవారం చేవెళ్ల మండలం దుద్దాగు గ్రామంలో సభకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. మాలల ఆత్మగౌరవం, హక్కుల కోసం లక్షలాది మందితో జరిగే సభకు అధిక సంఖ్యలో మాలలు సభకు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డుపైనే లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ అధికారి



**పెద్దపల్లి నవంబర్ 25(ప్రజాక్షేత్రం):**

రూ. 20 వేల రూపాయల లంచం తీసుకుంటూ ఇరిగేషన్ ఏఈ ఏసీబీకి పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళ్తే..ఓ బిల్లు విషయంలో కాంట్రాక్టర్‌ను నుంచి ఏఈ నర్సింగరావు లంచం డిమాండ్ చేశారు. దీంతో చేసేదిలేక సదరు కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ అధికారుల సూచనల మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రోడ్డుపైనే ఏఈకి కాంట్రాక్టర్ రూ.20 వేలు అందజేశారు. అక్కడే మాటు వేసిన ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి పట్టుకున్నారు. అలాగే నీటిపారుదల శాఖ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన రఘువీర్ రెడ్డి..



**వికారాబాద్ జిల్లాప్రతినిధి నవంబర్ 25( ప్రజా క్షేత్రం):**

కుమార్ పల్లి తండా కి చెందిన పండరి నాయక్ దురదృష్టవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదం మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన పీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రఘువీర్ రెడ్డి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తరఫున ఆర్థిక సహకారం అందించిన రఘువీర్ రెడ్డి.సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మాన్ సింగ్.

## మన భూములను మనమే కాపాడుకుందాం


- రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కమిటీలు ఏర్పాటుకు రంగం సిద్ధం
- అసైన్డ్ భూమి సమితి తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్



**రంగారెడ్డి జిల్లా నవంబర్ 25 (ప్రజాక్షేత్రం):**

జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి తెలంగాణ అసైన్డ్ భూమికి సంబంధించి తెలంగాణ భూమి సమితి వైస్ ప్రెసిడెంట్ రంగారెడ్డి జిల్లా చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... నియోజకవర్గాలలో మరియు మండల స్థాయిలలో గ్రామ స్థాయిలలో తెలంగాణ భూమి సమితి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లుగా తెలియజేయడం జరిగింది అలాగే ఎవరైనా సరే అసైన్ భూములలో బాధితులు ఉన్నట్లయితే ఈ యొక్క కమిటీలు వేస్తున్న సందర్భంగా ఇంట్రెస్ట్ ఉన్నవాళ్లు ఎవరైనా సరే ప్రతి ఒక్కరూ తెలంగాణ అసైన్డ్ భూమి సమితి నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరుగుతుంది.

## కారును ఢీకొన్న ఆర్టీసి బస్సు



**దమ్మపేట నవంబర్ 25 (ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రంలోని మందలపల్లి వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఖమ్మం నుంచి అయిదుగురు అయ్యప్ప స్వాములు ఏపీలోని ద్వారపూడి అయ్యప్పస్వామి ఆలయంలో ఇరుముడి సమర్పించేందుకు వెళ్తుండగా మందలపల్లి ఆర్టీసీ బస్టాండ్ ఔట్ గేటు వద్ద స్వాముల కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రాణాపాయం లేకపోవటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మాజీ కాంగ్రెస్ రాష్ట్ర ఎస్టీ సెల్ కన్వీనర్ కారం శ్రీరాములు పర్యటన



**ములకలపల్లి నవంబర్ 25 (ప్రజాక్షేత్రం):**

మండలం ముత్యాలంపాడు గ్రామాలో కుంజా .వెంకటేశ్వర్లు. కూతురు అఖిల దశదినకర్మ కార్యక్రమాలు నిర్వహించగా ఆ కార్యక్రమానికి కారం శ్రీరాములు గారు హాజరై అఖిల చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని ఓదార్చారు అతి చిన్న వయసులో భవిష్యత్తు ఉన్న పిల్లలు మరణించడం మీ కుటుంబానికి తీరని లోటు అని వ్యక్తపరిచినారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు. మడకం శ్రీను. మీడియం నారాయణ. పామర్తి కృష్ణ. బంధువులు కీసర లక్ష్మణరావుగారు. మడి వి.బాలరాజు గారు. సోయం రాము. కారం. వసంతరావు కొమరం. రాము.తదితరులు ఉన్నారు.


## తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నంబర్ 25 ( ప్రజా క్షేత్రం ):**

తెలంగాణ భవన్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ లోక్ సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా గారి కూతురు వివాహానికి హాజరుకావడానికి ఢిల్లీ వెళ్ళిన స్పీకర్ ప్రసాద్ కుమార్ తెలంగాణ భవన్ లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కలిసి శాలువాతో కప్పి పుష్ప గుచ్ఛం అందించారు. ఈసందర్భంగా వికారాబాద్ నియోజకవర్గ విశేషాలను గవర్నర్ వివరించిన స్పీకర్ ప్రసాద్ తెలంగాణ కాశ్మీర్ అనంతగిరి, మూసీ నది జన్మస్థానం, అనంత పద్మనాభ స్వామి దేవాలయం తమ నియోజకవర్గంలో ఉన్నాయని, సందర్శనకు రావాలని గవర్నర్ ని ఆహ్వానించారు.సభాపతి ప్రసాద్ కుమార్ ను ఆహ్వానానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సానుకూలంగా స్పందించారు.

## నిషేధిత గంజాయి స్వాధీనం



**అశ్వారావుపేట నవంబర్ 25 (ప్రజాక్షేత్రం):**

మండలంలో ఊట్లపల్లి వద్ద భద్రాచలం వైపు నుంచి అశ్వరావుపేట వైపుగా ఇద్దరు వ్యక్తులు రెండు బైకులపై తరలిస్తున్న నిషేధిత గంజాయిని ఖమ్మం టాస్క్ ఫోర్స్ సిబ్బంది పక్క పకడ్బందీ సమాచారంతో పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రెండు బైకులతో పాటు 15కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని అశ్వరావుపేట ఎక్సైజ్ స్టేషన్ కి తరలించారు. నిందితుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## స్కూళ్లకు స్వచ్ఛ నిధులు కలెక్టర్ ప్రతీక్ జైన్..



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 25( ప్రజాక్షేత్రం) :**

వికారాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ఆదర్శ పాఠశాలలకు స్వచ్ఛ నిధులు మంజూరు చేసింది. సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 1007 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాల లతో పాటు ఆదర్శ పాఠశాలలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం పారిశుధ్య కార్యక్రమాల నిమిత్తమై మూడు నెలలకు గాను రూ.1,68,93,000/- నిధులు మంజూరు చేయడం వివరించారు. ఈ నిధులను ఆయా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాలల్లోని పరిసర ప్రాంతాలు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచే ఈ కార్యక్రమాలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటిలు బాధ్యతగా పర్యవేక్షించాలని ఆదేశించారు. మరోవైపు జిల్లాలోని పాఠశాలలకు స్వచ్ఛ నిధులను మంజూరు చేయడం పట్ల పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు

## విజయోత్సవ సభలు కాదు..

# అబద్ధోత్సవ సభలు

### : రసమయి బాలకిషన్



**మానకొండూర్ నవంబర్ 25 (ప్రజాక్షేత్రం):**

కరీంనగర్ జిల్లా మానకొండూరు మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు నివాసంలో మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 29 న కరీంనగర్ లో జరిగే కేసీఆర్ కృతజ్ఞత సభ దీక్ష దివస్ ను విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కేటీఆర్ హాజరవుతారని ఆయన అన్నారు. తెలంగాణ కోసం 2001 లో కరీంనగర్ జిల్లా నుండి ఉద్యమానికి ఊపిరి పోసిన నాయకుడు మాజీ సీఎం కేసీఆర్ అని కొనియాడారు. దేశానికి మహాత్మా గాంధీ చేసిన సత్యాగ్రహ దీక్ష ఎంత గొప్పదో , తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన దీక్ష అంతే గొప్పదని అన్నారు. పదేళ్లలో కేసీఆర్ చేసిన అభివృద్ధి గ్రామ గ్రామాన కనపడుతుందని అన్నారు.ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల విషయంలో పూర్తిగా అమలు చేయలేక పోవడం పై కాంగ్రెస్ నాయకులు చెంపలు వేసుకొని ప్రజలను భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఏం సాధించారని ప్రజా పాలన ఉత్సవాలు జరుపుతున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి మోసం చేశారని ఏద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినా ప్రజలకు వంద రోజుల్లో అమలు చేస్తానని ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికి పూర్తిగా హామీలు అమలు చేయలేదని అన్నారు. దీక్ష దివస్ అనంతరం పార్టీ ముఖ్య నేతలతో చర్చించి గ్రామ గ్రామాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షు లు జీవి రామకృష్ణ రావు, సిరిసిల్ల మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మానకొండూరు మండల మాజీ జడ్పీటీసీ, సీనియర్ నా యకులు కనకం అనిల్, యాదగిరి, ఎస్సీ సెల్ మండల అధ్య క్షుడు ఇస్కుల్లాఅంజి, కొండ్రా వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## జననేతకు జన్మదిన శుభాకాంక్షలు



**వికారాబాద్ ప్రతినిధి నవంబర్ 25(ప్రజా క్షేత్రం):**

వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నలోళ్ల యాదగిరి మాజీ జెడ్పిటిసి సునీత మహేందర్ రెడ్డికలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# నాలా కన్వర్షన్‌కు దరఖాస్తు చేసుకున్న సినీ నటుడు అలీ

- ప్రముఖ సినీ హాస్య నటుడు ఆలీ వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఎక్ మామిడి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్

**వికారాబాద్ నవంబర్ 25(ప్రజాక్షేత్రం):**

ప్రముఖ సినీ హాస్య నటుడు ఆలీ వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఎక్ మామిడి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 345 లో గల తన వ్యవసాయ క్షేత్రంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేపడుతున్నారని ఎక్ మామిడి కార్యదర్శి నోటీసులు ఇవ్వడం జరిగింది. అలీ సినీ నటుడు కావడంతో రాష్ట్రంలో ఈ న్యూస్ సంచలనంగా మారింది. గత మూడు రోజులుగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వరుస కథనాలు రావడంతో అలీ స్పందించారు. సోమవారం నవాబ్ పేట్ మండల తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆయన, ఎక్ మామిడి రెవెన్యూ పరిధిలో తనకు ఉన్న అగ్రికల్చర్ భూమిని నాన్ అగ్రికల్చర్ గా మార్చేందుకు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. ఈ సందర్భంగా తహసీల్దార్ జయరామ్ కు దరఖాస్తు అందచేశారు. మొత్తం 12 ఎకరాల భూమిలో గతంలోనే 6 ఎకరాల భూమిని నాన్ అగ్రికల్చర్ గా మార్చుకున్న ఆయన, ఇప్పుడు మిగిలిన 6 ఎకరాల భూమికి సైతం నాలా అనుమతులు తీసుకున్నారు. ఇదిలా ఉంటే రెవెన్యూ శాఖ నుండి నాలా అనుమతులు తీసుకున్నప్పటికీ భావన నిర్మాణాలు చేసే సమయంలో డీటీసీపీ అనుమతులతో పాటు గ్రామ పంచాయతీ అనుమతులు కూడా తప్పనిసరి. మరి ఈ అనుమతులు ఎప్పుడు తీసుకుంటారో తెలియాల్సి ఉంది.

### సినీ నటుడు అలీ నాలా కన్వర్షన్ చేసుకున్నారు : తహసీల్దార్ జయరామ్

సినీ నటుడు అలీ నవాబుపేట మండలం, ఎక్ మామిడి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 345 లో తనకు ఉన్న భూమికి నాలా కన్వర్షన్ చేసుకున్నారు. మొత్తం 12 ఎకరాల భూమి ఉండగా, గతంలోనే 6 ఎకరాల భూమికి నాలా అనుమతులు తీసుకోగా, ఇప్పుడు మిగిలిన 6 ఎకరాలకు కూడా నాలా అనుమతులు తీసుకున్నారని నవాబ్ పేట్ తహసీల్దార్ జయరామ్ వెల్లడించారు.



## శ్రీశ్రీ ఉమా పృద్వి రామలింగేశ్వర స్వామి శివాలయంలో లక్ష దీపం మహోత్సవం



**ములకలపల్లి నవంబర్ 25 (ప్రజాక్షేత్రం):**

కార్తీక మాసం లాస్ట్ సోమవారం సందర్భం శ్రీశ్రీ ఉమా పృద్వి రామలింగేశ్వర స్వామి శివాలయంలో లక్ష దీపం మహోత్సవంలో పాల్గొన్న మహిళలు కార్తీక మాసం లాస్ట్ సోమవారం సందర్భంగా శ్రీ శ్రీ ఉమా పృద్వి రామలింగేశ్వర స్వామి శివాలయంలో లక్ష దీపం మహోత్సవంలో ములకలపల్లి మాజీ Z.P.T.C. సున్నం నాగమణి . & మెహరమణి మాజీ ఎంపీటీసీ. మరియు భారీ ఎత్తున మహిళలు పాల్గొనడం జరిగింది.

## లగచర్ల దాడి ఘటనలో అమాయకులను జైల్లో పెట్టారు



**హైదరాబాద్, నవంబర్ 25(ప్రజాక్షేత్రం):**

లగచర్ల దాడి ఘటనలో అరెస్టై సంగారెడ్డి సెంట్రల్ జైలులో ఉన్న 24 మందితో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య సోమవారం భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి లగచర్ల కేసులో క్షేత్రస్థాయి పరిస్థితులను వివరిస్తామని వెంకటయ్య పేర్కొన్నారు. అమాయకులను విడుదల చేయాలని రేవంత్ రెడ్డిని కోరుతామని, ఇప్పటికీ గ్రామస్థులు భయాందోళనలో ఉన్నారని ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అధికారులపై జరిగిన దాడి ఘటనలో అమాయకులను జైల్లో పెట్టారన్నారు. లగచర్ల ఘటనలో పోలీసులు కర్కశంగా వ్యవహారించారని మండిపడ్డారు. ఇదే విషయాన్ని కేంద్రం దృష్టికి కూడా తీసుకెళ్లామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ వెంకటయ్య వెల్లడించారు.

## దివ్యాంగులకు పెంచిన పెన్షన్ ఇవ్వాలి

- మేడ్చల్ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించిన దివ్యాంగులు
- కొత్త పింఛన్లు వెంటనే మంజూరు చేయాలి
- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్




**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దివ్యాంగుల పెన్షన్ రూ. 6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి 11 నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పెన్షన్ సొమ్మును పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం ఎంత వరకు సమంజసం కాదన్నారు. పెన్షన్‌లు పెంచేందుకు డబ్బులు లేవని చెప్తూనే మరోవైపు కమీషన్లు వచ్చే ప్రాజెక్టులకు లక్షల కోట్లు ఎలా కేటాయిస్తున్నారని ప్రశ్నించారు. అనంతరం ఈ మేరకు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని దివ్యాంగుల సమస్యలను పరిష్కరిస్తా మని ఈ సందర్భంగా కలెక్టర్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షుడు చంద్రమోహన్, మల్లేష్, లక్ష్మీపతి, బాలయ్య, శివ, రమేష్, చంద్రయ్య, బ్రహ్మయ్య, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఇచ్చిన అనుమతులు రద్దు చేయండి: చంద్రబాబుకు షర్మిల లేఖ

**అమరావతి, ప్రజాక్షేత్రం:**



అదానీ కంపెనీలకు జగన్ అనుమతులు ఇవ్వడం మీద దర్యాప్తు జరపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల లేఖ రాశారు. అదానీతో మాజీ సీఎం జగన్ చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని ఆ లేఖలో కోరారు. అదానీతో ఒప్పందం రాష్ట్రానికి పెను భారం అన్నారు.గత ప్రభుత్వం హయాంలో అర్ధరాత్రి అనుమతులు ఇవ్వడం ఎందుకో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. అక్రమ డీల్ కారణంగా పాతికేళ్లపాటు ప్రజలపై లక్షన్నర కోట్ల రూపాయల భారం పడుతోందన్నారు. అదానీతో జరిగిన ఒప్పందాలను రద్దు చేసి, ఆ కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని సూచించారు.నాడు జరిగిన ఒప్పందాలపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గంగవరం పోర్టును అదానీ కంపెనీకి అప్పగించడంపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కాగా అదానీపై అమెరికాలో కేసు నమోదు కావడంతో గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది.

## మధ్యాహ్న భోజనం నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

**పెద్దేముల్ నవంబర్25(ప్రజాక్షేత్రం):**




మధ్యాహ్న భోజనం నిర్వహణలో నిర్లక్ష్యం తగదు అని మండల త్రీ మెన్ కామెటీ సభ్యులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో మండల అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులను వారు ఆదేశించారు. ఈ క్రమంలో విద్యార్థులకు మధ్యాహ్నం వడ్డించే భోజనాన్ని మండల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు కలుషితం లేకుండా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మండలాధికారులు సూచించారు. వారంలో మూడు రోజులు క్రమం తప్పకుండా గుడ్డును విద్యార్థులకు అందించాలని వారు సూచించారు. అదేవిధంగా విద్యార్థుల యొక్క హాజరు శాతము గణనీయంగా తగ్గిందని, హాజరు శాతము మెరుగుపడేలా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నర్సింగ్ రావు, ఎమ్మార్వో వెంకటేశ్ ప్రసాద్, ఎంపీడీవో జర్నప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అధికారులందరూ హాజరు కావాలి

- ప్రజావాణికి గైర్హాజరైతే చర్యలు తప్పవు
- డాటా ఎంట్రీలో తప్పులుండొద్దు
- ఫుడ్‌సేఫ్టీ కమిటీని నియమించాలి
- కలెక్టర్ నారాయణరెడ్డి

**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**



ప్రజావాణికి జిల్లాస్థాయి అధికారులందరూ హాజరుకావాలని కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. 52 దరఖాస్తులు రాగా, అందులో 42 దరఖాస్తులు రెవెన్యూశాఖకు సంబంధించినవి ఉన్నాయి. ప్రజావాణికి గైర్హాజరైన అధికారులపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. కింది స్థాయి అధికారులు రావడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సీఎం ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వారంలోగా పరిష్కరించేలా చూడాలని, డిసెంబర్ 9న దీనిపై సమీక్ష ఉంటుందని ఆయన చెప్పారు.

సమగ్ర కుటుంబ సర్వే వివరాలు డాటా ఎంట్రీ చేసే సమయంలో తప్పులు దొర్లకుండా చూడాలని తెలిపారు. సర్వే చేసిన ఎన్యుమరేటర్లు దగ్గర ఉండి సరైన సమాచారాన్ని ఆన్‌లైన్ చేయించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో చేసిన సర్వే డాటా ఎంట్రీని ఈనెల 30 వరకు పూర్తి చేయాలని తెలిపారు. డాటా ఎంట్రీని ఎక్స్‌పర్ట్ టీమ్ చెక్ చేసిన తర్వాతే ఆన్‌లైన్ చేయాలన్నారు.

వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న ఫలహారం, భోజనం ఇతర సౌకర్యాలను అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. పర్యవేక్షణకు హాస్టల్ పాఠశాలలో జిల్లా స్థాయి, మండల స్థాయిలో ఫుడ్ సిఫ్టీ కమిటీని నియమించాలన్నారు. జిల్లా స్థాయి కమిటీలో డీఈవో, జిల్లా పౌరసరఫరాల అధికారి, డీఎం సీఎస్ కమిటీలో ఉంటారని, అలాగే మండల స్థాయిలో ఎంపీడీవో చైర్మన్లుగా ఇద్దరు సభ్యులుగా ఉంటారని తెలిపారు. మున్సిపల్ స్థాయిలో కూడా ఫుడ్‌సేఫ్టీ కమిటీలు ఉంటాయని అన్నారు. వసతి గృహాలు, పాఠశాలలో అందించే భోజనం నాణ్యత లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల తాము తనిఖీ చేసిన వసతిగృహాల్లో వంటసామగ్రి భద్రత లేకుండా ఉంచారని, ప్లాస్టిక్ డబ్బాలు, టేబుల్స్‌పై ఉంచేవిధంగా కొత్త సామగ్రిని అందజేయడం జరుగుతుందని, వీటి కొనుగోలుకు దాతల ద్వారా విరాళాలు సేకరించాలని అధికారులకు సూచించారు. హాస్టల్స్, కస్తూర్బా వసతి గృహాలు, పాఠశాలలో మార్పు తీసుకురావాలని, దీనికి అధికారులు తోడ్పాటునందించాలన్నారు. వారంలోగా ఆయా కమిటీలు వారంలో ఏర్పాటు చేయాలని అదికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ పర్యటన రద్దు

- ఈ నెల 29న ప్రధాని మోదీ విశాఖ పర్యటన
- ఏపీకి తుపాను ముప్పు
- ప్రధాని పర్యటన రద్దు చేస్తున్నట్టు పీఎంవో సమాచారం!

**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**



ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 29న విశాఖలో పర్యటించాల్సి ఉండగా... ఇప్పుడా పర్యటన రద్దయింది. ఏపీకి తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో, ప్రధాని పర్యటన రద్దు చేశారు. ఈ మేరకు పీఎంవో వెల్లడించింది.ప్రధాని తన పర్యటనలో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ కు శంకుస్థాపన చేయడంతో పాటు, పలు రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారులను జాతికి అంకితం చేయాల్సి ఉంది. మోదీ విశాఖ పర్యటన సందర్భంగా ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించాలని భావించారు. ఈ సభ నుంచే ప్రధాని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయాల్సి ఉంది. ప్రధాని సభ కోసం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజి గ్రౌండ్ లో ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. ఇప్పుడు పీఎంవో సమాచారంతో ఈ పనులు నిలిచిపోయినట్టు తెలుస్తోంది. కాగా, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారింది. ఇది తుపానుగా మారే అవకాశం ఉన్నట్టు వాతావరణ సంస్థలు చెబుతున్నాయి.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ




**మాక్లూర్ నవంబర్ 25( ప్రజాక్షేత్రం )**

మాక్లూర్ మండలం వేణు కిసాన్ నగర్ గ్రామంలో సోమవారం పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆదేశాల మేరకు మండల బీజేవైఎం అధ్యక్షులు రాథోడ్ రాజశేఖర్ చేతుల మీదుగా చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కైలాష్, వినోద్ ,ఉదయ్, కృష్ణకాంత్ పాల్గొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో పాముల కలకలం

- బ్యాంకాక్ నుంచి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల నుంచి రెండు సర్పాలు స్వాదీనం



**రాజేంద్రనగర్, నవంబర్ 25 (ప్రజాక్షేత్రం):**

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పాములు కలకలం రేగింది. బ్యాంకాక్ నుంచి వచ్చిన ఇద్దరు మహిళ ప్రయాణికులను తనిఖీ చేయగా వారి వద్ద పాములు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో వాటిని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మహిళలను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. కాగా సాధారణ పాములతో పోల్చితే అవి విభిన్నంగా ఉన్నట్లు గుర్తించారు. వాటిని ఎందుకు తీసుకొచ్చారనే దానిపై విచారణ జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే పైడి



**డొంకేశ్వర్ నవంబర్25(ప్రజాక్షేత్రం)**

డొంకేశ్వర్ నుండి నుతప్పల్లి లోంకరమాలయం మీదుగా కోటి32లక్షల తో బిటి రోడ్డు పనులను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ప్రారంభించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ డోంకేశ్వర్ చుట్టూపక్కల గ్రామాలను అన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనది అని లింక్ రోడ్లు నూతన రోడ్లకు నిధులు ఇప్పించే బాధ్యత తనది అని పార్టీలకు అతీతంగా అభివృద్ధి కి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సురేందర్, సంతోష్ రెడ్డి, మరంపల్లి గంగాధర్, చిన్న,విడిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# కేథరిన్ మూడ్ ఛేంజ్ అయినట్టుందే..!




కేథరిన్ థ్రెసా పరిచయం అవసరం లేదు. టాలీవుడ్ లో అగ్ర కథానాయకుల సరసన నటించింది ఈ బ్యూటీ. బన్ని సరసన సరైనోడు చిత్రంలో లేడీ ఎమ్మెల్యేగా చక్కని నటనతో ఆకట్టుకున్న కేథరిన్ థ్రెసా కెరీర్ లో నటించినవి కొన్ని సినిమాలే అయినా తనకంటూ నటిగా ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంది. బెల్లంకొండ సరసన జయ జానకి నాయక చిత్రంలో.. కళ్యాణ్ రామ్ సరసన బింబిసారఅనే పునర్జన్మల నేపథ్యంలోని ఫాంటసీ డ్రామాలో నటించింది. మాచర్ల నియోజకవర్గంలో నితిన్ సరసన నటించింది. కానీ వీటిలో బింబిసార మాత్రమే హిట్టు. ఇతర సినిమాలు తనకు కలిసి రాలేదు. చిరు వాల్తేరు వీరయ్యలోను ఈ బ్యూటీ కనిపించింది. కానీ ఇటీవల చాలా కాలంగా తెలుగు చిత్రసీమకు దూరమైంది.ప్రస్తుతం సోషల్ మీడియాల్లో అభిమానులకు చేరువగానే ఉన్న ఈ బ్యూటీ తాజా హాలి ఫోటోషూట్ వైరల్ అవుతోంది. కేథరిన్ కిల్లర్ హాలి లుక్ మతులు చెడగొడుతోంది. అందమైన థై స్లిట్ ఫ్రాకులో కేథరిన్ చెలరేగి ఫోజులిచ్చింది. ఈ ఫోటోషూట్ కి కేథరిన్ ఆసక్తికర క్యాప్షన్ ఇచ్చింది. ఒకటే డ్రెస్ కానీ..మల్టిపుల్ మూడ్స్ అంటూ ఆసక్తికర క్యాప్షన్ ని ఇచ్చింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఇటీవల సినిమాల్లేవ్ కాబట్టి కేథరిన్ ఆల్టర్నేట్ ఆదాయ మార్గాలను ఎంపిక చేసుకుంది. సోషల్ మీడియాల్లో నిరంతరం గ్లామరస్ ఫోటోషూట్లు షేర్ చేస్తూ ఫాలోవర్స్ ని పెంచుకుంటున్న కేథరిన్ ఇటీవల పాపులర్ రేస్ కోర్స్ (హార్స్ రైడింగ్) సంస్థతో డీల్ కుదుర్చుకుంది. అందుకు సంబంధించిన వీడియో ఇన్ స్టాలో షేర్ చేసింది కేథరిన్.

# గోపీచంద్‌ను వదిలేసిన ప్రభాస్ టీమ్?



యాక్షన్ హీరోగా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్న గోపీచంద్ చివరిగా 'విశ్వం' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. శ్రీనువైట్ల దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. గత కొంతకాలంగా గోపీచంద్ కి సరైన సక్సెస్ పడలేదు. ఆయనకి బ్లాక్ బస్టర్ హిట్ వచ్చి చాలా ఏళ్ళు అయ్యింది. 'లౌక్యం' మూవీతో 2014లో గోపీచంద్ బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఆ తరువాత 'గౌతమ్ నంద', 'సిటీమార్', 'భీమా' సినిమాలు ఓ మోస్తరుగా ఆడాయి. మిగిలిన సినిమాలు ఏవీ కూడా మెప్పించలేదు. అయితే ఆయనకున్న మాస్ ఇమేజ్ కారణంగా నిర్మాతలు గోపీచంద్ తో సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ప్రస్తుతం గోపీచంద్ 'జిల్', 'రాధేశ్యామ్' చిత్రాల దర్శకుడు రాధాకృష్ణతో ఒక మూవీ చేయబోతున్నారు. ఈ సినిమాపై గోపీచంద్ చాలా హోప్స్ పెట్టుకున్నారు. ప్రభాస్ స్నేహితులకు సంబంధించిన యూవీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మించడానికి ముందుగా సిద్ధమైంది. అయితే యూవీ క్రియేషన్స్ వారికి రీసెంట్ గా 'కంగువా'తో పెద్ద దెబ్బ పడింది. మరోవైపు మెగాస్టార్ చిరంజీవితో చేసిన 'విశ్వంభర' మీద యూవీ క్రియేషన్స్ భారీగా పెట్టుబడులు పెట్టింది. ఈ సినిమా 2025 మేలో రిలీజ్ కానుంది. ఈ మూవీకి మంచి బిజినెస్ జరిగి రిలీజ్ అయితే కానీ వేరొక సినిమాని యూవీ వాళ్ళు చేసే అవకాశం లేదనే టాక్ వినిపిస్తోంది. అందుకే అఖిల్ తో చేయాల్సిన 100 కోట్ల ప్రాజెక్టును కూడా హోల్డ్ లో పెట్టారు. ఇక గోపీచంద్ తో చేయాల్సిన ప్రాజెక్ట్ ను ఆల్ మోస్ట్ స్టార్ట్ చేయాల్సిన పరిస్థితిలో యూవీ క్రియేషన్స్ వదులుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ ని 70 ఎం ఎం ప్రొడక్షన్ టేకోవర్ చేసినట్లు తెలుస్తోంది. భారీ బడ్జెట్ తోనే గోపీచంద్ మూవీ తెరకెక్కనుంది. అందుకే యూవీ వారు వదులుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం యూవీ క్రియేషన్స్ వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తోంది. ఈ సినిమాపై సోలోగా కాకుండా ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ తో కలిపి నిర్మిస్తోంది. 'విశ్వంభర' రిలీజ్ తర్వాత వేరే సినిమా ఏదైనా యూవీ వాళ్ళు మొదలుపెట్టే అవకాశం ఉందని అనుకుంటున్నారు. 'రాధేశ్యామ్' సినిమాని యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్ తో నిర్మించింది. అయితే ప్రభాస్ కి ఈ మధ్యకాలంలో వచ్చిన బిగ్గెస్ట్ డిజాస్టర్స్ లలో ఇది ఒకటిగా ఉంది. అయిన కూడా యూవీ క్రియేషన్స్ రాధాకృష్ణతో మరో ప్రాజెక్ట్ చేయడానికి రెడీ అయ్యారు. అయితే ఆర్థిక కారణాల వలన ఇప్పుడు గోపీచంద్ తో చేయాల్సిన ఆ సినిమాని వదులుకోవాల్సి వచ్చినట్లు టాక్.



# మహేష్ ఫ్యామిలీ లాస్ట్ వెకేషన్ ఇదే!

సూపర్ స్టార్ మహేష్ ఫ్యామిలీ వెకేషన్ల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఏడాదిలో ఓ పదిసార్లైనా వేకేషన్లకు వెళ్లడం అలవాటు. కొత్త సినిమా ప్రారంభానికి ముందు..పూర్తయిన తర్వాత...షూటింగ్ మధ్యలో గ్యాప్ వచ్చినా పిల్లల స్కూల్ కాలేజీలకు హాలీడేస్ వచ్చినా విదేశాలకు ఎగిరిపోతారు. మొత్తంగా ఓ పదిసార్లైనా వేకేషన్లు ప్లాన్ చేసుకుంటారు. మహేష్ ఫ్యామిలీ వెకేషన్లు మిస్ అయింది? ఎప్పుడైనా ఉంది అంటే అది కోవిడ్ సమయంలోనే. అయితే మహేష్ హీరోగా రాజమౌళి దర్శకత్వంలో సినిమా ప్రారంభమైన తర్వాత ఇలా వెకేషన్లకు వెళ్లడానికి ఛాన్స్ ఉండదు. రాజమౌళి షూటింగ్ ప్రారంభిస్తే పూర్తిగా బాండ్ అయి పనిచేయాల్సి ఉంటుంది. మధ్యలో వెకేషన్లు.. విశ్రాంతి అంటే కుదరదు. షూటింగ్ వచ్చే ఏడాది జనవరి నుంచి మొదలవుతుంది. ప్రస్తుతం మహేష్ రాజమౌళి సినిమా పనుల్లోనే ఉన్నారు. అవసరం మేర వర్క్ షాపులకు హాజరవుతున్నారు. ప్రస్తుతానికి మరీ అంత ఒత్తిడి లేదు. రిలాక్స్ గానే పనిచేసుకుంటూ వెళు ్తన్నారు. దీంతో మహేష్ చివరి వెకేషన్ డిసెంబర్ 31 అయ్యే అవకాశం ఉంది. న్యూ ఇయర్ సెలబ్రేషన్లను ప్రతీ ఏడాది దుబాయ్ లో సెలబ్రేట్ చేసుకోవడం మహేష్ ఫ్యామిలీకి అలవాటు. వాళ్లతో పాటు మహేష్, నమ్రత స్నేహితులు కూడా ఈ పార్టీలో పాల్గొంటారు. దుబాయ్ ఈవెంట్ పూర్తయిన తర్వాత సమయం ఉంది అనుకుంటే? అక్కడ నుంచి ఇతర దేశాలకు వెళ్తారు. లేదంటే తిరిగి ఇండియాకి వచ్చేస్తారు. కానీ మహేష్ చివరి వెకేషన్ మాత్రం ఇదే. ఎస్ ఎస్ ఎంబీ 29 షూటింగ్ జనవరిలో ప్రారంభమైపోతుంది. అప్పటి నుంచి మహేష్ కి ఖాళీ ఉండదు. రాజమౌళి బ్రేక్ తీసుకునే వరకూ ఆయనతో పాటు మహేష్ వెంట ఉండాల్సిందే. రాజమౌళి బస ఏర్పాటు కూడా అప్పుడప్పుడు ఆన్ సెట్స్ లోనే రెడీ చేసుకుంటారు. ఇంటికి–సెట్ కి అవసరమైన ట్రావెలింగ్ ఎందుకని అలా సెట్ చేసుకుంటారు. అవసరం మేర హీరో కూడా అప్పుడప్పుడు వాళ్లతో పాటు ఉండిపోవాల్సి ఉంటుంది. రాజమౌళి హీరో అంటే అంత డెడికేట్ గా పనిచేయాల్సి ఉంటుంది. కాబట్టి 2025 నుంచి మహేష్ ఫ్యామిలీ వెకేషన్లు మిస్ అయ్యే అవకాశం ఉంది. నమ్రత..గౌతమ్..సితార మాత్రమే వెకేషన్లకు వెళ్లే అవకాశం ఉంది.

# సుక్కు.. జక్కన్న రేంజ్ సాధ్యమేనా?



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా లెక్కల మాస్టర్ సుకుమార్ పుష్ప–2 ప్రాజెక్ట్ ను తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. పాన్ ఇండియా లెవెల్ లో ఓ రేంజ్ లో అంచనాలను ఇప్పటికే నెలకొల్పిన పుష్ప సీక్వెల్.. మరికొద్ది రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఫస్ట్ పార్ట్ కు మించి సీక్వెల్ భారీ హిట్ కచ్చితంగా అవుతుందని అంతా భావిస్తున్నారు. అయితే కొన్నేళ్లుగా పుష్ప–2 కోసం వర్క్ చేస్తున్న సుకుమార్.. ప్రతి విషయంలో జాగ్రత్త తీసుకుంటున్నట్లు ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది. ప్రతి సీన్ ను ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకున్నారట. కొన్ని సీన్స్ ను రీషూట్ కూడా చేశారని ఓ కార్యక్రమంలో ఆయనే తెలిపారు. అలా పుష్ప–2 కోసం సుకుమార్.. నాన్ స్టాప్ గా కొన్ని సంవత్సరాలుగా వర్క్ చేస్తున్నారు. మరో 10 రోజుల్లో సినిమా రిలీజ్ అవుతున్నా.. ఇప్పటికీ సుకుమార్ బిజీగానే ఉన్నారు. రీసెంట్ గా పుష్ప–2 ఫుటేజ్ ను చెక్ చేస్తూ కనిపించారు. అందుకు సంబంధించిన వీడియోను మేకర్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దాని బట్టి సినిమా విషయంలో సుకుమార్ డెడికేషన్ ఎలా ఉందో క్లియర్ గా అర్థమవుతుంది. ఎలా అయినా భారీ హిట్ కొట్టాలని పట్టుదల కనిపిస్తుంది. అయితే పుష్ప–2 రూ.1000 కోట్ల హిట్ అవుతుందని ట్రేడ్ పండితులు సహా అనేక మంది ఎప్పటి నుంచో అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు రూ.1000 కోట్ల క్లబ్ లోకి టాలీవుడ్ నుంచి ఇద్దరు డైరెక్టర్లు మాత్రమే అడుగు పెట్టిన విషయం తెలిసిందే. బాహుబలి–2, ఆర్ఆర్ఆర్ తో రాజమౌళి.. కల్కి 2898 ఏడీతో నాగ్ అశ్విన్ అరుదైన క్లబ్ లోకి అడుగుపెట్టారు. ఇప్పుడు పుష్ప–2 రూ.1000 కోట్లు వసూలు చేస్తే.. ఆ ఫీట్ సాధించిన మూడో డైరెక్టర్ గా సుకుమార్ నిలుస్తారు. అయితే ఇప్పటికే మూవీపై ఉన్న హైప్.. ముఖ్యంగా నార్త్ లో క్రేజ్ చూస్తుంటే.. పుష్ప సీక్వెల్ అనుకున్నట్లే భారీ రికార్డులు సాధించడం పక్కా గానే కనిపిస్తుంది. మూవీ మౌత్ టాక్ కాస్త పాజిటివ్ గా వస్తే చాలు.. సినిమా ఓ రేంజ్ లో దూసుకుపోతోంది. నార్త్ లో పుష్ప–2 సాలిడ్ గా వసూళ్లు సాధిస్తే చాలు.. ఆటోమేటిక్ గా మూవీ ఎన్నో రికార్డులను బద్దలు కొట్టేయనుంది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టనుంది. అంచనా వేస్తున్న అన్ని రికార్డులను సాధించి సత్తా చాటనుంది. అలా జరగాలని సుకుమార్ కూడా మూవీ కోసం ఎంతో కష్టపడుతున్నారు. మరి ఎలాంటి హిట్ కొడతారో వేచి చూడాలి.

# బంగారం చోరీపై నటి సీత పోలీసులకు ఫిర్యాదు



తన ఇంట్లో ఉంచిన రెండున్నర సవర్ల నగలు మాయమైనట్లు సీనియర్ నటి సీత పోలీసులకు ఫిర్యాదు చేసారు. సీత, తన భర్త పార్థిబన్ నుంచి విడాకులు తీసుకున్న తర్వాత, సీరియల్ నటుడు సతీష్‌ని రెండవ సారి వివాహం చేసుకుని అతని నుండి కూడా విడిపోయారు. ప్రస్తుతం ఆమె విరుగం బాక్కం–చెన్నైలోని పుష్ప కాలనీలో నివసిస్తున్నారు. ఈ క్రమంలో తన ఇంట్లో ఉంచిన 2 1/2 సవర్ల బంగారం కనిపించడం లేదని విరుగంబాక్కం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. మిగతా నగలన్నీ ఉన్నా.. ఆ నగ ఒక్కటి మాత్రమే కనిపించకపోవడంతో తనకు తెలిసిన వారు లేక ఇంట్లో పనిచేసేవారు ఎవరైనా తీసుకెళ్లి ఉంటారనే అనుమానంతో సీత ఈ ఫిర్యాదు చేసారు. నగల చోరీకి పాల్పడిన నిందితుడు ఎవరనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. నటి సీత ఇటీవల జయం రవి నటించిన బ్రదర్ చిత్రంలో నటించింది. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ మొదలైన భాషలలోనే కాకుండా పలు భాషలలో సీత సుపరిచితురాలు. సీత బుల్లితెరపైనా పలు సీరియల్స్‌లో కూడా నటించారు. ఈ ఏడాది హాట్‌స్టార్ ఓటీటీలో విడుదలైన మై పర్ఫెక్ట్ హజ్బెండ్ అనే వెబ్ సిరీస్ .. Zee5 ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లో స్ట్రీమ్ అయిన తంతువిట్టెన్ ఎన్నైలోను నటించారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330